గోలకొండపత్రిక

౧౦౭౪౦

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ ఆగష్టు ౨౯ వ తేది ౧౯౩౮ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సం ౧౧ { తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. { సంచిక ౩౧

శ్రీధాత సం॥ అధిక భాద్రపద శు॥ ౭ సోమవారము == ౧౫ మెహరు ౧౩౪౭ ఫ

వృక్షమునకు రక్తము కారుట

జోర్‌హాట్ ౧౯-౮-౩౮

చిరాకందు అను ఒక గ్రామములో ఒక విచిత్రవృక్షముకలదు దానికొమ్మలలో దేనిపై గొడ్డలిపెట్టు వేసినను పాలకు బదులుగా రక్తము గారుచున్నది నిజమైన వార్తయని "చేదాకీగాఅను స్థానిక వార్తాపత్రికలో ప్రకటింపబడినది

ఆంధ్రరాష్ట్ర రాజకీయములనగా మద్రాసు రాజధాని ౧౧ జిల్లాల రాజకీయ వ్యవహారము అన్నమాట అట్లనచో ఆంధ్రరాష్ట్ర రాజకీయములకే ఏలయనవలెనంటే, ౧౯౧౯ సంవత్సరం మొదలు రాజధాని రాజకీయరంగమున ఆంధ్రులే ప్రధాన నాయకత్వము వహించుచున్నారు [illegible] సంస్కరణముల నమ [illegible] "విభజించి పాలించు" వి [illegible] జస్టిసుపార్టీ అన్ని రాష్ట్రము [illegible] లో కూడ ఉపాయముల [illegible] చ్చునది అప్పటి గవర్నరు [illegible] ప్రభువు, ఆంధ్ర ప్రముఖుడగు [illegible] త్యాగరాయచెట్టిగారి ద్వారా [illegible] పార్టీ అనెడి బ్రాహ్మణేతర పక్షము ను లేవతీయించెను చెట్టిగారు దూరదృష్టికల వారై తాను తెరచాటునుండి కంభీరుడును రాజకీయ చాతుర్యముగలవాడును నగు [illegible] పానగల్లురాజా గారిని గద్దె నెక్కించుటకు పూనుకొనెను పానుగంటి రామారాయణింగారు రెండు పార్లు (Terms) అరుసంవత్సరములు — ప్రధానమంత్రిగా పాలించెను ఉపమంత్రి ఒక ఆంధ్రులగు సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడు (నేటి మద్రాసు గవర్నరు) ఎర్ ఏ పి పాత్రోగార్లను నియమించుకొనెను తర్వాత కాంగ్రెసు పార్టీ గెలవగా గవర్నరుగారు, నాయకుడగు చింతలపాటి నరసింహరాజు (వైశాఖి) గారిని మంత్రివర్గ మేర్పరుచమనిరి కానికాంగ్రెసు తీర్మానప్రకారము రాజుగారు నిరాకరింపగా ఒక మూడు సంవత్సరములపాటు తమిళుడగు డాక్ సుబ్బరాయన్ గారు మంత్రివర్గము ను నడిపిరి అనంతరము బొలిని మునిస్వామి నాయుడు [చిత్తూరు] గారు [౩ సం॥లలోపు] ప్రధానమంత్రులైరి తరువాత బొబ్బిలిరాజా గారు ప్రధానులై నాలుగుసంవత్సరములు పాలించిరి. నరసింహరాజు, బెజవాడ రామచంద్రారెడ్డిగారు శాసనసభాధ్యక్షులుగా పనిచేసిరి శాసనసభా ప్రభుత్వ ప్రతిఘటన నాయకులు (Leaders of opposition) గా కూడ నరసింహరాజు, స్వామి వెంకటాచలంశెట్టి, మరియు [illegible] వెంకటపతిరాజు గార్లుండిరి. ఆనక [illegible] ౧౯౩౭ సం॥లు [illegible] సంస్కరణముల క్రింద ఆంధ్రులే [illegible] ప్రభుత్వ నాయకులుగ నుండి [illegible]

ఆంధ్రరాష్ట్ర రాజకీయములు

ఆంగీరసుడు

సం॥ డిసెంబరు కలకత్తా కాంగ్రెసులో ఆంధ్రరాష్ట్రమునకు ప్రత్యేక కాంగ్రెసు సంఘము ను ప్రసాదింపబడగనే ఆంధ్ర నాయకుల సగం స్వరాజ్యమువచ్చినదని ఆంధ్ర మహోద్యమమును ఆంధ్ర రాష్ట్రోద్యమమునకును స్వస్తిచెప్పిరి ౧౯౨౦ సంవత్సరము తీవ్రసహాయ నిరాకరణోద్యమములో ఆంధ్రస్వాదయము లగ్నమైపోయెను మహాత్మాగాంధి సత్యాగ్రహోద్యమము ప్రారంభించి దేశీయులకు దానిస్వరూపము ను చూపించకముందే ఆంధ్రరత్న గోపాల కృష్ణుడు [గుంటూరుజిల్లా] చీరాలలో బ్రహ్మాండమైన సత్యాగ్రహమును భారతీయుల కొత్త [illegible] పన్నుల నిరాకరణముతో తుల్యముగ గుంటూరుజిల్లా పెదనందిపాడు ఫిర్కాలో పన్నులు మూడు నెలలు బిగపెట్టి అచట ప్రభుత్వ పాలనలేదనిపించిరి సైమన్ కమిటీ బహిష్కారసందర్భములో మద్రాసులో ఆంధ్రులు ప్రతిష్ఠ సంపాదించిరి. ఆనాడు పోలీసులుతుపాకులు పేల్చుటచేత ఒక కాంగ్రెసువాది మరణించగా అశవము నెవరిని చూడనివ్వలేదు అప్పుడు టంగుటూరి ప్రకాశంగారు అభయంకర రంగస్థలమునకుబోయి తుపాకుల కెదురగనిలచి "నేను ప్రకాశమును శవమును మాకివ్వవలెను మీరేమి చేయబూనినను సంసిద్ధుడనే" అని

టంగుటూరి ప్రకాశం

సింహనాదము చేయగా మద్రాసు పౌరులాయనకు జోహారులొనరించిరి ౧౯౩౦-౩౧ సత్యాగ్రహములో మూడువేలమంది తెలుగువారు కారాగారమునకు పోయియుండిరి అప్పుడు అరవసోదరులు శామకకుతగ్గగా ఆంధ్రులే మద్రాసునగర ప్రతిష్ఠను కాపాడిరి ముఖ్యముగ వీరకుమారి గుమ్మిడిదల దుర్గాబాయమ్మ ప్రభుత్వమును గడగడలాడించుచు అయిదులక్షల చెన్నపురి పౌరులను ఆనంద సాగరములో ముంచివేసెను భారతావని యందంతలోను ఖ్యాతిగాంచిన నాయకులగు బులుసు సాంబమూర్తి గారి రక్తము కాకినాడ సభావేదికపై బలిదానమిచ్చెను (౧౯౩౦ సెప్టెంబరునిన స్మృతితప్పి పోయిరి) ఇతరము ఆకాశాయ [illegible] ప్రచారములు వ [illegible]

యములో పోల్చినచో ఒంగాళము తర్వాత [రాజకీయముగ] ఆంధ్రరాష్ట్రమేయని కట్టమంచి రామలింగారెడ్డిగారు వచించిరి "తమిళనాటిని ఆంధ్రసీమతో త్యాగవిషయములో పోల్చుటకు ఎంతమాత్రం వీలులేద"ని ఒక వంగ ప్రముఖుడువచించెను అయితే కాంగ్రెసు వర్గములో లోటు ఎచటయున్నదంటేఆంధ్రరాష్ట్రములో సమర్థులైన నాయకులు హెచ్చుగానున్నారు కానివారిలో వీరికి సంఘీభావము కొంచెము తక్కువ అందుచేతనే మద్రాసు రాజకీయస్థితినిగురించి భారతవర్షములో నిర్వచించుటకు పెద్దరికము వహించుచున్న సి రాజగోపాలాచారి ఎస్ శ్రీనివాసయ్యంగార్లు సిద్ధముగుచుందురు ఆంధ్ర కాంగ్రెసు నాయకులకన్న ఆంధ్ర జస్టిసు నాయకులకు రాజధానియంతలోను పలుకుబడియుండె యుండెనన్నమాట వాస్తవము

ప్రకృత రాజకీయ పరిస్థితినిగురించి విచారించెదము మళ్లీ క్రొత్త సంస్కరణముల మలులోనికి ౧౯౩౭ ప్రారంభమున రానున్నవి కాంగ్రెసు, శాసనసభల కార్యక్రమమును స్వాయముగ నిర్వహించుచున్నది కాంగ్రెసులోతీవ్రమైన విధ్వంసక కార్యక్రమము లేకపోవుటచేత నాయకులందరును శాసనసభా కార్యక్రమముపై నిమగ్నులైరి మద్రాసు రాజధానిలో ముఖ్యముగ ఆంధ్రరాష్ట్రములో కాంగ్రెసు అభ్యర్థులు అత్యధిక సంఖ్యాకులుగా వచ్చెదరనితలంపబడుచున్నది జస్టిసుపార్టి ఏ బ్రాహ్మణేతర ప్రాజాపత్యము కొరకువెలసెనని ఏర్పడినదో ఆ కార్య సాఫల్యము పానుగల్లుకాలములోనే సిద్ధించినది తర్వాత రానురాను అపార్టీ "ఉద్యోగములకు పెనగులాడి పంచుకొనుపక్షము"గా తయారైనది అందుచేత జస్టిసుపార్టీకి దేశములో పరపతిపోయినది బొబ్బిలిరాజా హయాములో నష్టపడెంబడి జిల్లాబోర్డులలోను, శాసనసభా స్థానములలోను జస్టిసు అభ్యర్థులు డిపాజిట్లుకోల్పోయిరి తర్వాత ఆపార్టీలో కలతలు ప్రారంభమాయెను ఇంతలో బొబ్బిలివారు ఆంగ్లసీమ ప్రయాణముకట్టిరి ఒక సంవత్సరం పూర్వము పిఠాపురం యువరాజాగారికి నాల్గవ మంత్రిత్వమివ్వవలెనని బొబ్బిలి సచివునికో రినట్లును దానికాత డంగీకరింపనట్లును ప్రజలు చెప్పుకొనుచున్నారు

దానితో పిఠాపురంభూపాలుడు పౌరుషముతో క్రొత్తపక్షము ఏర్పరుపబూనెనని అందరనుకొనుచున్నారు అసలు కారణమేమో ఎవరు చెప్పగలరు? ఒకవేళ ప్రభుత్వపక్షీయులే పిఠాపురమును లేవతీసిరేమో చెప్పలేము బొబ్బిలిరాజాగారు ఏకటాటిగా నాల్గుసంవత్సరములు ఉద్యోగముచేసిచేసి దస్సియున్నారు విశేషమైన వ్యవహారములలో [illegible] వారిపా

ఎక్సురేతో క్షౌరము

"అరుగంటలసేపు ఎక్సురేపట్టి పిమ్మట రెండుగంటలసేపు ఆరనిపట్టినచో తల క్రొప్పు చేసినట్లగును చాలాకాలమువరకు వెంట్రుకలు పెరుగవు" అని [illegible] లీడ్సువిశ్వవిద్యాలయమున ప్రొఫెసరుగాను [illegible] అస్టురీగారు తెల్పిరి

భ్యులు కొందరు కాంగ్రెసులో కలియుచున్నారు పిఠాపురంరాజావారు క్రొత్తగా రాజకీయములో ప్రవేశించుచున్నారు నితలో బొబ్బిలికన్నగొప్పవారు వీరికి (పిఠాపురం) తోడు దక్షిణాదినాటుకోటి చెట్టిమత్తయ్యచెట్టిగారు కోటీశ్వరులు మొన్నవీరు ప్రారంభించిన "పీపిల్సు" పార్టీ ప్రభుత్వపక్ష [illegible] ప్రజలకు క్రొత్త ఎప్పుడైననూ దేశములో ముఖ్యమైనవి రెండే పక్షములుండును ఒకటి ప్రభుత్వపక్షము రెండవది తద్వ్యతిరేకపక్షము ఇప్పుడుదయించు ప్రశ్న ఏదియన ప్రభుత్వంతరపున పీపుల్సుపార్టీ జస్టిసుపార్టీయను రెండుపక్షములుండుటను రెండుపార్టీలవారు ప్రతినిరోధక వర్గములోను తలాకఅభ్యర్థినిపెట్టి కాంగ్రెసుకు సునాయాసవిజప్రయవిచ్చుటకును ప్రభుత్వమువారంగీకరింతురా? అట్లైన్నడు సమ్మతింపబోరు బొబ్బిలివారు ఒకవారములో స్వదేశములో దిగుచున్నారు వీరురాగానే యీరెండుపక్షములమధ్య రాజీకై యత్నింపబడుటకు సహజము నాజీఏఎఅని సందేహమందరికిని కలుగును నిస్సందేహముగ ప్రభుత్వమువారు పీపుల్సుపార్టీనిసమర్ధించుటకు కారణములున్నవి రాజీయే కుదురుచో బొబ్బిలిరాజాకును, గౌ సి టి రాజన్ మంత్రికిని రెండుమంత్రిత్వములుయిచ్చినచో జస్టిసుపార్టీ పీపిల్సుపార్టీలో, కలియుటకు కవీసపుష్పరతుగా నుండవచ్చును

ఒకవేళ బొబ్బిలి రాజాకి యంగీకరింపనిచో ఏమిజరుగునని పలువురు వితర్కించుచున్నారు. రాజాగారు కాంగ్రెసులో చేరవచ్చునని కొందరందురు ఈయూహపట్లధిమ నిన్నటివరకు ప్రభుత్వపుటొడలో కూర్చొనియున్న బొబ్బిలి నేడు ఎదురుతిరుగునటు నమ్మదగినమాట కాదు రాజీకుదరని కోరాజకీయములనుండి విశ్రాంతి తీసికొనవచ్చును ఎట్లైనను పీపిల్సుపార్టీయే ప్రభుత్వపక్షముగా నిర్ణయింపబడుటకే సేకయవకాశములున్నవి ఈవారి ఎన్నికలలో పోటీచాలతీవ్రముగనుండును నిరోధకవర్గములలో వోటర్లసంఖ్య విశేషముగ వృద్ధిచేయబడినది కాని పీపుల్సుపార్టీ మహారాజుల యాజమాన్యములో నుండుగాక! కోటీశ్వరుల నాయకత్వముక్రింద నుండుగాక! దొరతనము వారి ప్రోత్సాహముండుగాక — ఏమైననూసరియే భారతప్రజాహృదయముల నాకర్షించుచున్న కాంగ్రెసుకే జయముకలిగి తీరునని మహాజనుల అభిప్రాయమై యున్నది

తిలకునిధి

రెండువారముల క్రిందట లోకమాన్య బాల గంగాధర తిలకు శ్రాద్ధదినమును కొందరు అభిమానులు శ్రీయుత వామన నాయకుగారి అధ్యక్షతతో జరిపిరని పత్రికకు వార్త పంపబడెను. ఈస్మారకదినమును బహిరంగసభగా చేసి అందరిని ఆహ్వానించిచేసియుండిన చాలబాగుండెడిది. ఎవరోపదిమంది స్నేహితులు కలసి మాట్లాడుకొనుటచే ఆమహనీయుని యెడ ఇతరాభిమానులకు తమభక్తిని వెల్లడించుట కవకాశము లేకపోయెను. అందులో అక్కడకూడిన వారిని విచారించిచూడ అందరు హిందువులుగా చెప్పబడుచున్నారు. తిలకు కేవలము హిందువులకొరకే తనసర్వస్వమును ధారపోయలేదు. అవిరతత్యాగివంటివారు అలమహామేధావివంటివారు భారతదేశమందే కాదు. ప్రపంచమందును అరుదుగాజన్మింతురు, కాని ఏమిచిత్రమో ఈనాడు హిందూస్థానమందలి వాతావరణమంతయు కలుషితమైపోయినది ఎందుచూచినను పరస్పర విద్వేషములు, అసహనము, నిస్పృహ, ఆత్మవిశ్వాస రాహిత్యము ప్రబలిపోవుచున్నది.

లోకమాన్యుని గౌరవించిన ఆకాలదిమంది కనను ఒక్కముఖ్యవిషయము స్ఫురించినట్లు లేదు తిలకుగారు చనిపోయినకాలములో మన నగరప్రముఖులు చందాలువేసికొని సుమారు ౪౦౦౦ రూపాయీలు వసూలుచేసినట్లు మాకు జ్ఞాపకము, ఆమొత్తమును తిలకుగారిపేర ప్రజోపయోగార్థము వినియోగించుటకు నిశ్చయింపబడినట్లు మాకుజ్ఞాపకము. తిలకుచనిపోయి సుమారు ౧౬-౧౭ సంవత్సరములయ్యెను. ఇంతకాలమువరకుకూడ ఆనాటియుద్దేశ్యమును నెరవేర్చుటకు ఎవరును ఆలోచించుచున్నారు. ఆ ద్రవ్యమెవ్వరివద్దనున్నది? దానికేమైన వృద్ధియున్నదా? ఉండినచో ఏపద్ధతిలో? ఇప్పుడెంత మొత్తమున్నది? ఆమొత్తమును ఇదివరకేపనికైన వినియోగించినారా? కమిటీయున్నదా? ఈ వివరములు ఎవరికైన తెలియునా? మాకుమాత్రమేమియు తెలియదు. ఈవిషయము అందరికిని సంబంధించినదగుటచేత పత్రికాముఖమున విచారించుచున్నాము! దీనికిసంబంధము కలిగినవారు

ఐదవ ఆంధ్ర మహాసభ

శ్రీయుత వేంకటరంగారెడ్డిగారు రాబోవు ఈమహాసభకు అధ్యక్షులుగా నిర్ణయింపబడినట్లు బులెటిను మొదలగుపత్రికలలో వచ్చినవార్త సరికాదనియు, ఇంకను అధ్యక్షునియామకము జరుగలేదనియు అట్టినిర్ణయము జరిగినతరువాత ప్రకటింపబడుననియు మనవిచేయుచున్నాము:

సురవరము ప్రతాపరెడ్డి,
బి, ఏ, ఎల్. ఎల్. బి.
మందుముల రామచంద్రరావు,
కార్యదర్శులు

పత్రికాముఖమున ప్రజలలో యుపోహలు ప్రబలకుండునట్లుగా వివరములు ప్రకటింతురని కోరుచున్నాము.

ఒకరు

గ్రామ సమాచారములు

బావులలో చచ్చినకాకులను వేయుచున్నారు

పశువులకు మేతలేదు

నీలంగ తాలూకా వార్తలు

[విలేఖరి]

బీదరు ౧౧ మెహరు

బీదరుజిల్లాలో చేరిన నీలంగా తాలూకాలో కొన్నిరోజులనుంచి బావులలో కాకులను, కుక్కలను, చంపివేయుచున్నారు హిందువులు చేసినారనిమహమ్మదీయులు, మహమ్మదీయులు చేసినారని హిందువులు అనుచున్నారు యెవరు చేసినను ప్రజలఆరోగ్యమునకు భంగమును, ఒకరిపైకరు దూషించుకొనుటయు సంభవించుచున్నది. ఇందిరొకటు లైనను, రక్షకశాఖవారు జోక్యము కలిగించుకున్నచో, ప్రజల ఆరోగ్యమునకు భంగము కలుగజాలదు

స్త్రీ హత్య

నీలంగానుంచి లాతూరు పోవు దారిలో ఒక స్త్రీ పాదచారిణియై పోవుచుండగా బండిలాగు వ్యక్తి ఆ బండివానికి కొన్ని డబ్బులిచ్చెదనని చెప్పి, బండిలో యెక్కి కొంతదూరము పోవుచుండెను. కొంత సేపగుసరికి బహిర్దేశమునకు పోయివచ్చెదనని చెప్పి సమీపముందుగల గోతిలోకి పోయెను అంతలో బండి కుమారొక సవారీ కూడా పోయెను ఇంతలో యెవరోవచ్చి ఆమెను హత్యగావించి, నగలు దొంగిలించి పారిపోయిరి హంతకుడు ఇంకను దొరకలేదు. స్త్రీ శవమును కచేరీకి తెచ్చి ప్రభుత్వమువారిచే అంత్యక్రియలు జరిపిరి ముత్తో హత్యలు ఛాలా జరుగుచుం

గంగావతిలో అపారిశుధ్ధ్యము

గంగావతి ౧౫ మెహరు

అధికారుల రాకపోకలు

గతమాసములో అబ్కారి హ్యుర్దాజాల సమయమున రాయచూరు మండలాధికారిగారును, కొప్పలు జాగీరు తాలుక్దారుగారును, ఆనగొంది సంస్థాన ఉద్యోగులును ఈగ్రామమునకువచ్చి మూడురోజులు ముకాము చేసి తిరిగి స్వస్థానములకు చేరుకొనినారు పోలీసు మొహతెమీం గారును పరిశీలనకొరకు విచ్చేసి మూడురోజులుండి ఇక్కడినుండి సింధునూరుకు వెళ్లినారు

అపారిశుధ్ధ్యము

ఈగ్రామము తాలూకా ప్రధానస్థానము మొత్తమునుమారు ౨౦ హోటళ్లుగలవు ఈ హోటళ్లలో కొన్ని లోకల్బోండు వారి అనుమతిపొందినవి, కొన్ని పొందనవి హోటళ్లలో మొత్తముపైన చాలా అనారోగ్యముగానే యుండును ఈ గ్రామ పారిశుధ్ధ్యముకూడా బాగుగాలేదు

గత్తర

ఇక్కడి సమీపమునవున్న కంప్లిఅను గ్రామమున Diabet గత్తర ప్రారంభమైనటుల తెలియుచున్నది

ఆలేరులో టెన్నిసు పందెములు

భజననేర్పిన గురువునకు బహుమతి

(విలేఖరి)

ఆలేరు ౧౭ మెహరు

మైసూరు వాస్తవ్యులు శ్రీయుత దొంతి లక్ష్మీనారాయణగుప్తగారు మాగ్రామములో ఒకసంవత్సరము క్రితము వేంచేసి కొన్ని హరికథలు చెప్పిరి మూడుమాసములు ఆర్యవైశ్యులను కొంతమంది హిందువులను జతకేర్చి భజనలుచేయు పద్ధతి బోధించిపోయిరి తరువాత యీగ్రామపు ఆర్యవైశ్యులు శ్రీపాండురంగ భజన సమాజమని ఒకమందిరముస్థాపించి ప్రతి శని, సోమవారములయందు దేవునిఆరాధన, భజనలు జరుపుచున్నారు పదిరోజులక్రితము వారు యీగ్రామము వేంచేసిరి కొన్ని హరికథలు చెప్పిరి శ్రావణమాస ౫ సోమవారము రోజున శ్రీకృష్ణజయంతిచేసి కొంతమంది బీదవాండ్లకు అన్నదానము చేసిరి మధ్యాహ్నము ౪ గంటలకు ఉట్లు గొట్టిరి సాయంత్రము ౫గంటలకు శ్రీలక్ష్మీనారాయణ గుప్తగారిని సన్మానించి భజనమందిరము కార్యదర్శి రా॥ యెనిశెట్టి లింగయ్యగారు ౨౦గారు పతకము బహుమతిగా నొసగి గౌరవించిరి

టెన్నిసు పందెములు

నిన్న మధ్యాహ్నము ౩గంటలకు ఆట ప్రారంభమైనది చాలమంది ప్రేక్షకులు చూచివచ్చిరి ఇరుపార్శ్వములవారు అతిశ్రద్ధగా ఆడిరి ఒకపార్టులో వేంకటరావు పంతులు ౨ శ్రీనివాసరావు, 3 సూర్యనారాయణ, ౪ ఇన్స్పెక్టరు, ౫, రెటర్ ఉండిరి ఇంకొకపార్టీలో ౧ డాక్టరు, ౨ సత్యముతలాల సేటు, 3 గడబడ ౪, ౫, గాంధిరావుపంతులు ఉండిరి. [illegible] గెలిచిరి, ఆవరకు [illegible] చేసిరి.

తహసీలు ఖజానాలో దొంగతనము

రాయచూరు ౬ మెహరు

గంగావతి తహశీలుకచేరీలో దొంగతనము జరిగినది [illegible] తహశీలు ఖజానాలో [illegible] దొంగిలించుకొని పోయిరి [illegible]

మతవిద్యకై ముసల్మానుల రైతుల విజ్ఞప్తులు

బీదరుజిల్లాలోని నారాయణఖేడు గ్రామ మహమ్మదీయ రైతులు మతసంబంధమైన అధికారులకు నొకవిజ్ఞప్తి పత్రము పంపించి ఉన్నారు విషయమేమన —

"ఇక్కడి గ్రామ మహమ్మదీయుల పెద్దలకుగాని పిన్నలకుగాని మతవిద్యనేర్చుకొను సౌకర్యములుగాని ఏర్పాట్లుగాని లేవు అట్టిసంస్థను నిర్వహించు యోగ్యులుకూడాలేరు ప్రస్తుతము నికారబాదు ముఖ్యస్థానముగా నేర్పరచి నియమించిన విద్యాశాఖ నాజరుఆగు మౌల్వీఅబ్దుల్లా ముగారికి నారాయణఖేడు ముఖ్యస్థానముగ నియమించిన మాఅవసరములు తీరగలవు ఇదివరలో పాయెగా అధికారులతో ఈ విషయము ఎన్ని పర్యాయములు విన్నవించుకొన్నను ఇంతవరకు ఏమి జరిగినదికూడా తెలియుట లేదు

రజతోత్సవ చిహ్నముగా క్లబ్బు స్థాపన

మహబూబునగరము ౯ మెహరు

మహబూబునగరములో చేరిన నారాయణపేట అను గ్రామమున నిజాం ప్రభువర్యుల రజతోత్సవచిహ్నముగా "ఉస్మానియాక్లబ్బు" అను భవనము కట్టించుచున్నారు

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను లేదేని జవాబు ఇవ్వబడదు తమ లేఖలు మేనెజరుపేర వ్రాయవలెను,

స్త్రీలుకూడ సమ్మతించిన వైశ్యవితంతు వివాహము

(విలేఖరి)

సూర్యాపేట ౧౧-౧౧-౧౩౪౫ ఫ

ధాతనామ సం॥ర శ్రావణ బ॥ ౧౦ మి బుధవారము వృషయము రాగంటలకు భువనగిరివుం నయ్యాగుప్త (అమ్మనబోలు) గారికి కొసం పెద్దయ్యాగుప్త (అమ్మనబోలు) గారిద్వితీయపుత్రికయగు శ్రీమతి సుశీలాభాయితో భోనగిరితాలూకాలోచేరిన పల్లెవాడయందు ఉరుని మేనమామయగు యేలిపల్లి రాజయ్యగుప్తగారి గృహమున శ్రీయుత గందం రామయ్య (యడవెల్లి) మరియు అక్రూరు నర్సయ్య (నల్లగొండ) గారలయాజమాన్యమున బ్రహ్మశ్రీ వే॥ సన్నిధానము, లక్ష్మీనర్సయ్య (యాచవరం) గారి యాజ్ఞికమున పూర్వాచార విధివిధానముగా మహా వైభవముగ స్త్రీపురుషుల ఆమోదముతో వివాహము సంపూర్తి జరిగినది ఈవివాహమునకు సూర్యాపేట నుండి దుప్పెల్లి యినికెళ్ల వుత్తటూరు, అక్కినేపల్లి, అమ్మనబోలు చిత్తాపురం, తొండాయి మొదలగు పరగ్రామములవారును, ఈగ్రామ స్త్రీపురుషులు, మరి వారి వారి ౭౦ ముగ్గురును ౩౦-౪౦ మంది వైశ్యులువచ్చి వివాహము నామోదించి సపంక్తిభోజనములుచేసి, వధూవరులను ఆశీర్వదించిరి వివాహానంతరము శ్రీ లాభిశెట్టి లింగన్నగుప్తగారు "ఇట్టి వివాహములు శాస్త్రీయములు కావనియు, సమంత్రకముగా చేసికొనుటకు శాస్త్రములు ఆధారమున్నవనియు, ఇట్టివివాహములు పూర్వమందు జరిగినవనియు పెక్కుశాస్త్రములనుండి శ్లోకములను వినిపించి, వాటిక అన్వయించి విశదముగా అందరికి తెలియునటుల బోధించిరి, ఇదివరల్లో బ్రిటిషు ఇంటియాలో వితంతువివాహ శాసనము యియుండెను ప్రస్తుతము మన రాజ్యమున వితంతూద్వాహ సంతతివారికి వారసత్వపు హక్కులనుగురించి సర్కారువారు అంగీకరించినారు. మనము యోలాటిభీతి పడవలసినఅవసరము లేదు. ఇదివరలో అర్థాంగులగు స్త్రీలసానుభూతిలేక కేవల పురుషప్రయత్నములవల్ల వేగముగా వుద్యమము పరుగిడుటలేదు ఇప్పుడు ఆయుటుపోయెను, పల్లెవాడ వివాహములలో చాలామంది స్త్రీలుకూడా వుత్సాహముచూపినందుకు కృతజ్ఞతలు. ఇట్టివివాహములను స్త్రీలు పురుషులు అనేకులు ప్రోత్సాహపరచినయెడల ఈరాష్ట్రమునందు ౨౩౦౦౦ పైచిల్లరగా వున్న బాలవితంతువులసంఖ్య చాలాతగ్గి దేశము అక్రమములనుండి, అన్యాయములనుండి, ఘోరపాతకములనుండి దూరముకాగలదని నమ్ముచున్నాను" అని ఉపన్యసించిరి

అంతట సభ్యులు సంతసించి కరతాళధ్వనులుచేసిరి. వివాహానంతరం వివాహముహారియుంటియుండె పరగ్రామ, స్వగ్రామవైశ్యుల స్త్రీపురుషులు భోజనములుచేసిన తర్వాతసమీపగ్రామములవారు వెళ్లిరి. రెండుదినముల తదుపరి వధూవరులు వరుని స్వగ్రామమగు అమ్మనబోలు చేరి స్వగృహమున మహావైభవముతో వధూవరుల గృహప్రవేశముశాస్త్రీయముగా లౌక్యాచారము జరిపిరి అగ్రాలయము, మరుసటిదినమున వరునిఇంట స్వగ్రామస్థులగు వైశ్యులు, వారివారిబంధువులు సలక్షణముగా విందులారగించి వారివారి నివాసములకు వెళ్లిరి మొత్తమున వివాహము పవిత్రముగా అటంకములులేక సంతోషముగా వైభవముగా జరిగినది

పూలు వేయుచుండు ౩౦ సంవత్సరములనుండిలేని నీటిపన్నువసూలు చేయుపద్ధతి ఇప్పుడు నూతనముగా ప్రారంభింపబడినది ఈ నల్లాలపైన సంవత్సరమునకును ౧౦౦ లతింటెఎక్కువవ్యయమగువట్లు తోచదు ఇప్పుడుమాత్రముగా ప్రవేశపెట్టబడిన ఈపన్నుపద్ధతికికారణముగోచరము

పాఠశాల

ఇక్కడి మాధ్యమిక పాఠశాల ప్రభుత్వమువారి యాజమాన్యమున నడుపబడుచున్నది కాని ప్రస్తుతము లోకల్ఫండువారి యాజమాన్యములో [illegible]

ఉస్మానాబాదులో కల్హారుదేకాలము

హాలీకల్హారుపోటీ

౧౭ మెహరు ౧౩౪౫ ఫ

హాలీరూపాయిలు వాడుట విధియని హెచ్చరికచేసినను ఇక్కడి వ్యాపారస్థులువాడుటకు వెనుకముందులు చేయుచుందురు. దీనివలన వ్యాపారస్థులతో ఇచ్చిపుచ్చుకొనుటలో చాలా చిక్కులు కలుగుచున్నవి.

కట్టడములు

ఇక్కడ ఆటకొరకు ఒక మైదానము ఏర్పరచినందున ప్రతిరోజు బాలురు అక్కడికి వెళ్లుచుందురు ఇక్కడ కట్టబడు కట్టడములలో అనేకములు అసంపూర్ణములే సిమెంటుతో పాకీదొడ్లుకట్టించిరి అవికూడ పూర్తిగాకాలేదు డాంబరురోడ్డుపని అపివేసినారు ఈపనిపూర్తిఅగుటకుపూర్వమే రోడ్డు వైశాల్యముకొద్దిగ హెచ్చుచేసినబాసటను. రెండుబాజులతిరుగుళ్లుచాలఅపాయకరములుగావున్నవి ఇట్టిఇబ్బందులనుండి తొలగించుటకే రోడ్డుపనులు ప్రారంభించబడియుండెను కాని, ఏలాగో, అపబడినవి సూబేదారుగారు విజయమిచ్చేయగలరని పెట్రోమాక్సుదీపములకై స్తంభములు పాతబడుచుండెను అవికూడా పూర్తిగాకాలేదు మార్కెట్టులకట్టుటమాత్రము పూర్తి అయినది

మోటరుబస్సులు

ఈగ్రామమున రైల్వేబస్సు మోటర్లషెడ్ తయారుచేయుచున్నారు రాబోవు అజారు నుండి ప్రభుత్వపు మోటారు నడుపబడునని వినికరి,

అబ్కారీ హర్రాజులో ఎక్కువ లాభము

రైతులకు ఎక్కువ ఆశ

కుప్పలు వార్తలు

ఈసంవత్సరము అబ్కారీ హర్రాజు గంగావతిలో జరిగినది. గడచిన సంవత్సరములకింటె ఈసంవత్సరము ఎక్కువ మొత్తముపై హర్రాజు అయినది అయినను ఈ ఎస్టేటు ప్రభువు ప్రజాసౌకర్యములక్రిందనే ఆదాయము వెచ్చింపగలరనినమ్మెను,ఎస్టేటుఉద్యోగులు ప్రభువునకుఉత్సాహము కలిగించుటకై రైతులుకోరుచున్నారు

అధికారుల రాకపోకలు

కుప్పలు జిల్లాపోలీసు మొహతెమీం అగు లెప్టినెంటు ముజఫరొద్దీన్ గారు తమపదవికి స్వస్తిచెప్పి నవాబు మొయినొద్దౌలాగారి పాయెగాలోకివెళ్లుచున్నారు ఈవార్త ఈగ్రామరైతులను చింతాక్రాంతులుగ చేసినది పై మొహతెమీంగారు సాధువులును, ప్రజారంజకులునై యుండి రైతుల కల్పవృక్షమా అన్నట్లు తమకర్తవ్యముల నెరవేర్చుచు ప్రతివారితో చాలా చనువుగా సంచరించువారు

న్యాయస్థానములు

ఇక్కడి జిల్లాన్యాయాధికారిగారు తమపక్షుల కొపాడుకొనుచు అభియోగముల విచారణచేయుచున్నారు కాని ఫౌజ్దారి అభియోగములవిచారణకు ఏర్పరచుదినములు సరిగా ఏర్పరచుటలేదు ఇది ఇతర అభియోగములు చెడిపోవుటకు కారణమగుచున్నది. కావున న్యాయాధికారిగారు హైకోర్టువారి అజ్ఞకు బద్ధులగుట అవసరము

గత్తర

ఈగ్రామము చెరువులో నాలా తుంగఉండుటవలన నీరు చెడిపోయి ఈనీరు వాడుకచే గ్రామప్రజలుగత్తరచే బాధపడుచున్నారు ఇక్కడి డాక్టరుగారే కొన్నాళ్లు సెలవుపై వెళ్లినారు. వారి స్థానములో తాత్కాలికముగా చేసేవారిని నియమించలేదు.

కల్హారుయొక్క ప్రాముఖ్యత

భూములను [illegible]

[illegible]

ధాన్యము, పశువులమేత కఱవు సూచనలు

రైతుల మనస్సులలో ఆందోళన

రాయచూరులో

రాయచూరు ౧౭ మెహరు

వర్షములు బొత్తిగాలేకపోవుటచే ఆబి అబ్కాశ్తు యింకను కాలేదు. భూములన్నియు పడావాపడియున్నవి పశువులకు మేతలేదు రైతులు ఋణముల పాలగుచున్నారు. కూలివాండ్రకు కూలిలభించుటకు ఉపాయములేదు చాలాచోట్లలో నిర్మాణశాఖవారు మరియు లోకల్ఫండువారు కూలీలకు పనులనుకల్పించుచునేయున్నారు. కాని అవి చాలుటలేదు.

రాయచూరు జిల్లా రైతులకష్టములు

రాయచూరుజిల్లాలో కఱవుసూచనలు పొడగట్టుచున్నవి ఎనిమిది-పది సంవత్సరములనుండి వర్షములు సరిగాలేకుండుటచే రైతులు చాలాహీనస్థితికివచ్చినారు భూములు పడావాపడుట, సాహుకార్లవద్ద బాకీలు దినదినాభివృద్ధియగుట రైతులకు ఉరివలెయున్నది. ఉపవాసములుకూడా జరుగుచున్నవి. సాహుకార్లు చేయు తగాదాలను తీర్పలేకుం[illegible]న్నారు కూలివాండ్రకు జీవనోపాధికి మ[illegible]తోచుటలేదు ఈజిల్లాలోని చాలా గ్రా[illegible]ములనుండి జీవనోపాధికై విదేశములకు వెళ్లినారు వెళ్లుచున్నారు నిర్మాణశాఖవారు, లోకల్ఫండువారు సాధ్యమైనంతవరకు పనులను కల్పించుచున్నారు కాని అవి అసంతృప్తికరములు. గడచిన ౪-౫ సంవత్సరములనుండి రైతులపై కరుణవహించి మాల్గుజారికములో చేసిన తగ్గింపులు [మాఫీలు] ఈసంవత్సరముకూడా అమలుజరుగుట ముఖ్యము ప్రభుత్వమువారి అలోచనలేమో యింకా తెలియుటలేదు ఇటీవల దౌరాచేసిన రాయచూరు మండలాధికారిగారికి రైతులఅవస్థలు గోచరమైయుండునని నమ్ముచున్నాము ప్రస్తుతము ఈదిగువ విధానములు ప్రభుత్వమువారు అచరణలోకి తేవలసివుండును.

౧ ఈజిల్లాలో ఏఏ గ్రామములలో వర్షములుకురియక ఖరీఫుపంటలు కాలేదో అట్టిగ్రామములలో భూమిపన్నులు అపివేయుటకు ప్రభుత్వమువారు ఆజ్ఞాపించుట

౨ వ్యవసాయదారుల పశువులకు మేత కొరకై మిక్కిలి కృషిసల్పుట

౩ రెండుసంవత్సరములవరకు జీవనోపాధికి చింతలేకుంట పెద్దచెఱువులను, కాల్వలను లేక కూలిసైన సంపాదించుటకు క్రొత్త రైలుబాటలను నిర్మించుట

ఉస్మానాబాదులో

ఉస్మానాబాదు. ౧౭ మెహరు

ఈగ్రామములో ఇంతవరకు వర్షములులేవు. ధాన్యముల యొక్కయు గడ్డియొక్కధరలు ఎక్కిపోయినవి. కఱవు సంభవించగలదని ప్రజల ఆందోళన. ఇంతవరకు చాలా స్థలములలో నాట్లుకాలేదు

భూవ్యాదాయశాఖ సహాయ కార్యదర్శి (నాయబు మొతెమద్) గారు ఈగ్రామమునకు విచ్చేసిరి వహాళ రైతుల ఇడుములుబాపుటకై వచ్చియుండురని తలంపు ధాన్యముల ధరలు హెచ్చిపోవుటచే గ్రామరైతులు పస్తులుండవలసివచ్చుచున్నది తగు సదుపాయములు కలిగించుటకు తాలుకా అధికారులు కృషిసల్పుచున్నారు

ఈకష్టకాలములో నీరువచ్చుపద్ధతి ప్రభుత్వమువారు అవలంబించిన మంచిసహాయము చేసినవారగుదురు. తుల్జాపురము మరియు ఉస్మానాబాదు తాలుకాలకు నీరు సప్లైచేయువిషయమై ప్రభుత్వశాఖలో అలోచనలు జరుగుచున్నవి వీని ఫలితము నోకమంచి ఉపాయము ప్రభుత్వమువారిచే అంగీకరింపబడిన చాలా ఉపయోగకరముగా ఉండును.

కల్లము గ్రామప్రజలు వదినీళ్లు త్రాగుచున్నారు ఈనీటిచే ఆరోగ్యము చెడుటయేగాక రోగబాధితులగుదురు.

నీలంగ తాలూకాలో

బీదరు.

ఈతాలూకాలోని చుట్టుపట్ల వర్షములేక గడ్డి కావలసినంత లను యితరగ్రామములకు పోవ్వుచున్నారు.

గంగావతిలో

గంగావతి ౧౫ మెహరు

ఇక్కడ మృగశిరకార్తె ప్రారంభమునుండి ౩౧ షహరేవరు ౧౩౪౫ ఫ. వరకు ఒక పర్యాయము మాత్రమే ఈగ్రామములో వర్షములుకురిసినవి. రైతులబాధ చెప్పశక్యముకాదు

ప్రస్తుతము పశువులకు మేతయే లభించుటలేదు రూపాయకు ఒక మోపుచొప్పునసైనను దొరకుట దుర్లభము.

— రయ్యత్తు

కాంగ్రెసువాదుల ఆందోళనకు భాయిపరమానందు జవాబు

భాయిపరమానందుగారు క్షమాపణ చెప్పవలెనని కోరుటకై కాంగ్రెసు వాదులు వారివద్దకు వెళ్లనుండుట

కాంగ్రెసు స్త్రీజనమునకు అవమానకరము అగు మాటలను లాహోరులోని "హిందూ" దైనికపత్రికలో భాయిపరమానందుగారు వ్రాసినందుకై కాంగ్రెసువాదులు చేసిన ఆందోళనకు ఈదిగువవిధముగ పరమానందుగారు ప్రత్యుత్తర మిచ్చుచున్నారు –

"కాంగ్రెసువారు చేయుచున్న ఆక్షేపణలు అసంగతములు విపరీతములు వారి ఆందోళనమునకు ఆధారమేదియు లేదు. స్త్రీలకు అవమానకరములును, అగౌరవపదములునగు వాక్యము ఉపయోగించుటకు నేనెప్పుడును కలలోనైనను తలచలేదు "బిరుదులు గలవారందరు దేశభక్తులుగా"రని డాక్టరు సత్యపాలుగారు దూషించినందున, ప్రత్యుత్తరముగా "చెఱసాలకు వెళ్లిన స్త్రీపురుషులలో జారిపోవువారు చాలామంది యున్నారు"ని నేనంటిని ఉత్తమ స్త్రీల విషయమై అవమానకరములగు మాటలు నేననియుండనందున క్షమాపణకోరుటకు కారణ మగుపడదు "జారిపోవువారు"అని నేనుపయోగించిన మాటలను ఉపసంహరించుకొనుట ఎంతమాత్రము పొసగదు"

ఉపసంహరించుకొనవలెనని కోరుటకు కాంగ్రెసువాదులు భాయ్ పరమానందుగారి వద్దికి వెళ్లనున్నారు.

లాటరీలోకుక్కపేర పదివేల నవరసుల బహుమానము

[illegible]రియాలో ఒకడు ప్రతిలాటరీలో పాల్గొ[illegible]చుండువాడు. తాను టికెట్టుకొనినపుడు తన కుక్కపేరకూడా నొకటికెటుకొనుచుండు. గత సంవత్సరపు ఐర్లేరియున్ స్వీటులాటరీలో ఈతని కుక్కపేర ౧౦౦౦౦ నవరసుల బహుమానము లభించినది. కుక్కఅదృష్టమును తెలుసుకున్నటుకు గొప్పవిందుచేసెను ఈకుక్కను గొప్పభీమాకం పెనిలో భీమాచేసి బహుజాగ్రత్తతో కాపాడుచున్నటుల సోఫియాపట్టణపు వార్తాపత్రికవలన తెలియుచున్నది.

అన్ని భాషలు తెలిసినచిలుక

ఒకచిలుకను బర్మానుండి సైనికోద్యోగిఒకడు తీసికొనివచ్చి కోకలోనొక బ్రాహ్మణునికిచ్చెను అతనియింట సుమారు ౨౦ ఏండ్లనుండి యుండెను. తత్పూర్వము ౨౦ ఏండ్లనాటి పక్షియుండును. ఈపక్షి ౧౦౦ సంవత్సరములు జీవించుటకు ఈచిలుక సంస్కృతశ్లోకములు, ఇంగ్లీషు, హిందుస్థానీభాషలను పఠించగలదు. మగవాగనివక్కగ ఎవరైనమగవారు పంజరమువద్దకు వెళ్లితే కోపమునభినయించును. స్త్రీలుకనపించగనే మిక్కిలిసంతోషముతో పల్కుచుండును దీనిఖ్యాతిదేశ్మము కాశీప్రాంతముల వారెల్లరికి తెలుసును. అట్టిది ఇటీవలనే మరణించినది.

పాపురముతో నౌకర్లు

[illegible]

వైణికశిఖామణి రాక

శ్రీయుత ములుగు శివానందశాస్త్రిగారు కర్నాటక హిందుస్థానీ సంగీత సాంప్రదాయములయం దసమాన పాండిత్యమును సంపాదించి, ధర్భంగ మొదలగు మహారాజులచేతను చల్లపల్లి, శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దర్ ధారకోట మొదలగు రాజులచేతను, శ్రీదేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతు మొదలగు దేశనాయకులచేతను, అఖిల భారత సంగీత కాంగ్రెస్ ఆంధ్రసాహిత్య సంగీత పరిషత్సభలచేతను, బెంగుళూరు, మదరాసు కాకినాడపట్టణ పేరెన్నికగన్న గానసభలచేతను ప్రత్యేకాహ్వానముల నంది శ్రీరమణమహర్షులవారి యాశీర్వాదములనంది ఆంధ్ర యూనివర్సిటీ (రీశర్ఛి) కాన్వొకేషనువారివల్ల వైణికశిఖామణియను బిరుదము ది ప్రస్తుతము హైదరాబాదు పురప్రముఖులకోర్కెను శ్రీ వల్లూరి సూర్యనారాయణరావు బి ఏ బి యల్ గారియింటి అతిదులైయున్నారు

---

౧౫ ఏండ్లు పాడుబడిన బావులలో నీటిజల

రత్నగిరికి సమీపమున రాజపురమను పట్టణములో ౧౨ బావులు ౧౫ ఏండ్లనుండి పాడుబడియుండెను ఇప్పుడు ఆబావులలో ఆకస్మాత్తుగా నీరుపైకివచ్చి బావిచుట్టు గోడలమీదుగా పొర్లి వీధులనుండి ప్రవహించుచున్నవి. పాడుబడిన ౧౨ బావులలో మూడుబావులు మాత్రము ఈరీతగా ప్రవహించినటులను తక్కినవాటిలో నీరుమాత్రము వచ్చినటులను తెలియుచున్నది

కప్పల వ్యాపారము

అమెరికావారికి కప్పలకాళ్లు చాల రుచిగానుండుటచే విస్తీర్ణమైన జలప్రదేశములను గుత్తాగాతీసుకొని వర్తకము చేయుచున్నారు ఒక మండూకదంపతులచే ప్రతిసంవత్సరమునకు ౧౦ వేలపిల్లలుకలుగునవియు, ఈవిధముగ మంచిమండూక దంపతులచే జనించుపిల్లలచే ౨వేల నవరసులు లభించుననియు అంచనా వేయబడినది

పోలీసు జవానుకు నాలుగు లక్షల ఏబది వేలో

న్యూయార్కులో నొకపోలీసుజవాను ప్రతిసంవత్సరము ౩౦వేల రూపాయిల ప్రకారము బ్యాంకులో జమకట్టుచుండెనట ఎనిమిదేండ్లలో రు ౪౫౦౦౦౦ల రూపాయిలు బ్యాంకులో నిలువవున్నవి ఈవార్త ప్రభుత్వము వారికి తెలిసిఇంతడబ్బు ఎట్లుఒనకూర్చెనో విచారించుచున్నారు

శవమునకు మీసములు వచ్చుట

అమెరికా సంయుక్త రాష్ట్రములలో న్యూయార్కు నగరమున లాంగు ఆయిలండులో చనిపోయిన ఒకమనుష్యునితలను డిస్ట్రిక్టు అటార్నీ మార్టిను లిటిలటనుగారి కచేరిలో నొకఅద్దముల కేసులోనుంచి ద్రావకములువేసి కాపాడుచున్నారు. అదిచాల సన్నగిలిపోయి పెద్ద ఆపిలు పండంతయినది ఇపుడు దీనికి మీసములు మొలచుచున్నవి మరియు బ్రతికియున్న మనుష్యులకు చెమటపట్టునట్లు దీనికికూడ తరుచుగా చెమటపట్టుచుండును దీనినొక మ్యూజియమునకు పంపగోరెదము అని లిటిలటనుగారు తెలిపిరి చాలమంది దానినిచూచి అది నిజమేనని నిర్ధారణచేసిరి. —ఆంధ్ర

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧౼
ఇతరులకు	"	"	౨౼

ఉద్యోగము లిచ్చెదమని ధరావత్తుకోరిన మోసగాడు

అంగ్లేయునికి ౧౮ నెలలు కఠిన శిక్ష. వెయ్యి రూపాయిలు జుర్మానా

రూ. ౨౦౦ ధరావతు పోగొట్టుకొనబడినది

క్రొత్తఢిల్లి ఆగస్టు ౧౮.

కంపెని నేర్పరచుటకు లండనునుండి వచ్చిన విల్సనుగారు కంపెని నేర్పరచి నెలకురు ౨౦౦ లు జీతము ఇచ్చెదననియు, వమ్మకమునకు రు.రు.౨౦౦లు ధరావతు కావలెననియు, భారతీయుడగు సూహాంగారికి తెలిపెను. సూహాంగారు పైని ధనము లొసగి, కుదిరి కొన్నాళ్లుపనిచేసి సత్యవ్యక్త మొసలిపోవ నిశ్చయించుకొని ధరావతు వాపసుకోరిరి. కాని విల్సనుగారు కాలాక్రమణ చేయుచుండిరి.

సూహాంగారు దావా చేసిరి. న్యాయాధికారిగారు నమ్మకద్రోహ నేరముక్రింద విల్సన్ గారికి ౧౮ నెలల కఠినశైదును వెయ్యి రూపాయల జుర్మానావిధించుచు, జుర్మానా చెల్లించనిచో మరియారునెలల కఠినశిక్షను విధించుచు, జుర్మానా చెల్లించినచో ఆడబ్బు సూహాంకొసగునట్లు తీర్పుచెప్పిరి.

భారత స్వాతంత్ర్యమునకై మహమ్మదీయులు ఎక్కువ శ్రద్ధ వహించవలెను

కలకత్తా ఆగస్టు ౧౮ —

ఆల్బర్టు హాలులోని సమావేశములో బెంగాలు మహమ్మదీయ విద్యార్థులు అసెంబ్లీ సభ్యులగు జిన్నాగారికి ఒసంగిన ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తరముగా జిన్నాగారు క్రిందివిధముగ పల్కిరి —

"భారత స్వాతంత్ర్యపు పోరాటమునందు ఎక్కువభారమును మీమీద వడునసుట నిశ్చయము. మైత్రిని కలుగచేసికొనుటయు, ఒకరినొకరు పొందికగానుండి సహనభావముతో చూచుటయు జాతినిర్మాణమునకు నిశ్చయమార్గము. హిందువులతో తగవులాడుటకు మహమ్మదీయులను ఏకము చేయ తలచలేదు. స్వాతంత్ర్యోద్యమమునకై పాటుబడువారలను, అభివృద్ధికాముల తయారుచేయుట మనఉద్దేశ్యము. మనలోనున్న అనర్థముల ప్రాబల్యమును తొలగించి, హిందూ మహమ్మదీయులు తమ స్వస్వరూపములను గ్రహించి, రెండు సంఘములలో ఐక్యత సమకూరిన అనంతరము హిందూమహమ్మదీయులలో ఉత్తమమైన వారలు ఒక్కచో సాంఘిక భేదములను పరిష్కరించెదరు."

ప్రపంచ దుర్నీతి బాపుటకు మార్గము సామ్యవాద పద్ధతియే

బొంబాయిలో నెహ్రూగారి ప్రసంగము

బొంబాయి ఆగష్టు ౧౮

హిందుస్థాన్ సైకోకంపెనీవారు ఒక షో ప్రారంభోత్సవము జరుపుచు పండిత జవహర్‌లాలుగారు ఈవిధముగ ప్రసంగించిరి —

"భారతదేశమునకు కావలసినవస్తువు లన్నియు భారతదేశములోనే తయారుకాలేదు. కాని దేశమునందలి సిగరెట్లు భారతదేశమందు పట్టణములు, వ్యక్తులు పడకొనవలేను. రాజకీయ స్వాతంత్ర్యమునకు స్వాతంత్ర్యమును కలపవలెను. పట్టణములలో ప్రబలమగు రాజ్యములు గొప్పరీతిని [illegible] కాని [illegible] సామ్యవాదమే [illegible] [illegible] సెలయును లేదు."

ఐరోపాలో నున్న రాష్ట్రములలో పండితులు అది ఫ్యాక్టరీలు మూసివేయుచుండుటచే ౧౪ కోట్ల ప్రజలు నిరుద్యోగులుగామారిరి. టన్నులకొలది ఆహారపదార్థములు నాశముచేయుచుండగా ప్రజలు ఆహారరహితులైయుండుటకు పరిశ్రమల వృద్ధిచేయుటకు తగు ద్రవ్యము లేకపోవుటయే కారణము. ప్రజలు బాధపడవలసిన పోటీపద్ధతిమార్చి, ఉత్పత్తియైన వస్తువులను కొనుటకు ప్రజలవద్ద తగినంతధన ముండునట్లు పాలకులు చూచుట కర్తవ్యము. పెట్టుబడిదారీ విధానము అవలంబించినగాని ప్రస్తుతస్థితిగతులు బాగుపడవు. దీనికి సోషలిజమందును మనకిష్టమున్నను లేకున్నను అది రాకతప్పదు"



తన మాతృభాషాజ్ఞానము లేని భారతీయుని ఏమనవలెను? అతనిని భారతీయుడని చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam's Dominions.

వర్తకులకు — నిజాంరాష్ట్రమందు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ సరుకుల వ్యాప్తికి సాధనము? గోలకొండపత్రికలో ప్రకటనము

Vol. 11. | **Monday 24—8—1936** | **No. 31**

రావుసాహెబ్ గుమిడెల్లి అనంత పద్మనాభస్వామి గారు

శ్రీయుత గుమిడెల్లి అనంత పద్మనాభస్వామిగారు సికింద్రాబాదు(దక్కను) నివాసులు, శ్రీయుత లక్ష్మీనారాయణగారి పుత్రులు. లక్ష్మీనారాయణగారు దాన ధర్మములలో ప్రఖ్యాతి జెందినవారు. బందరుపట్టణములో క్షామదేవత పీడించినప్పుడు తమ ప్రతినిధిని పంపించి, వేల రూప్యములు వెచ్చించి, అన్నదానము చేయించి రెండుపూటలు అన్నముచే కూలీలుసహితము తృప్తి జెంది పనులుమానుకొనిరి. కర్మాగారములవారు తిడితిరుగు, కూలీలు దొరకుటలేదనియు, చాలా యిబ్బందిగానున్నదనియు, అన్నదానము ఆపివేయవలెననియు, కలెక్టరుగారికి వ్రాసుకొనిరి. అంతదనుక నిరాటంకముగా నెరవేర్చిన అన్నదాత. సికింద్రాబాదులో మూడులక్షల రూప్యములు వెచ్చించి దక్షిణాదిమాదిరి లక్ష్మీనారాయణాలయమును గొప్పగా నిర్మించిరి.


లక్ష్మీనారాయణగారు కీర్తిశేషులైనను వారి కీర్తిని మరువనకుండ శ్రీవారి పుత్రరత్నమైన, అనంతపద్మనాభస్వామిగారు దేవాలయమునకు స్థిరాస్తిగా మూడులక్షలు ప్రత్యేకించి తమభక్తిని ప్రకటించినారు, రావుసాహెబ్ గారు కీస్ బాలికోన్నత పాఠశాలకును, కన్యాగురుకులమునకును, మద్రాసు నివాసస్థులగు మాకం లక్ష్మయ్యసెట్టిగారిచే ప్రకటింపబడు భగవద్గీతాస్మృతిసారమునకును భూరివిరాళములొసంగిరి. సికింద్రాబాదు కె.యి.యం. హాస్పిటల్ నందు ప్రత్యేకముగా నేత్రచికిత్సాలయము నిర్మించి, తన భూతదయాపరత్వమును ప్రకటించిరి. ఆంధ్ర, ఆంగ్ల, ఉర్దూ భాషలందు విద్యనభ్యసించి, రెండుమారులు సముద్రయానము, విదేశసంచారము గావించిన నిజాంరాష్ట్ర ఆర్య వైశ్యులలో వీరే ప్రథములు. వీరివద్ద పెద్ద గ్రంథాలయముగలదు. వీరు సర్వమతగ్రంథములు చదువుచున్నారు సామాగలవారు. స్త్రీవిద్య, స్త్రీస్వాతంత్ర్యము వంటి వీరికి అభిమానము మెండు. ఇట్టి విద్యాభిమానికి బ్రిటిష్ దొరతనమువారు "రావుసాహెబ్" బిరుదము ప్రసాదించినందులకు గర్వించని ఆర్యవైశ్యుడుండడు. వీరికిపుడు సుమారు ౪౦ సంవత్సరములు వయస్సుగలదు.

ఇట్లు గుంటా కృష్ణమూర్తిగుప్త

సికింద్రాబాదు వైశ్యసేవాసమితివా రొసంగిన విందు

శ్రీయుతులు గుమిడెల్లి అనంతపద్మనాభస్వామివారికి బ్రిటిషు ప్రభుత్వమువారు "రావుసాహెబు" బిరుదము నొసంగినసందర్భమున సికింద్రాబాదు వైశ్యసేవాసమితివారు రావుసాహెబుగారిని గౌరవించుటకై ౧౬-౮-౩౬ తేదీన జంపదుహాలునందు నొక సన్మానసభ గావించిరి. డేరాదూన్ కన్య, గురుకులమునందు పన్నెండువత్సరములు విద్యనభ్యసించి విద్యాలంకృతియను బిరుదును పొందిన బ్రహ్మచారిణి, సుశీలాదేవి గారిచే దైవప్రార్థన గావించినతరువాత శ్రీమాన్ ఆర్. కే. వాసుదేవ మొదలియార్ గారు ఈసభకు అధ్యక్షులుగా యుండిరి. అధ్యక్షులవారు రావుసాహెబుగారి నిష్కళంకమైన ప్రజాహితజీవనము గూర్చి ముచ్చటించిరి. సమితి కార్యదర్శిగారగు శ్రీయుతులు బచ్చు రామచంద్రయ్య గుప్తగారు రావుసాహెబుగారికి సన్మానపత్ర మొసంగిరి. శ్రీయుతులు డాక్టరు ఎం. అంగముత్తు మొదలియారుగారు తాము ఇంగ్లీషుభాషయందు రచించిన పద్యమాలిక పత్రము నొసంగిరి. కుమారి సుశీలాదేవిగారు స్త్రీ విద్యావశ్యకతను గూర్చి వేదప్రమాణములతో భావగర్భితమైన ఉపన్యాసమొసంగిరి, శ్రీయుతులు పండిత అదిపూడి సోమనాథరావుగారు ఉప్పల చంద్రశేఖర గుప్తగారు. యజ్ఞనారాయణ శర్మగార్లుమాట్లా ఈసందర్భమున ప్రసంగించిరి. రావుసాహెబుగారు తమకొసగ్గినసన్మానమునకు వందనముల తెలుపుచు దేశాభ్యుదయమునకు తోడ్పడు విషయములు కొన్నింటిని తెలిపిరి. సమితివారేర్పరచిన అల్పాహార విందు జరిగినపిదప సభ జయప్రదముగా ముగిసెను

ప్రభుత్వము ప్రజలను బాగుగా బెదరించుటకు సాధనమగుటయే



బ్రాడ్కాస్టింగుప్రయోజనముపగూర్చి డాక్టర్ వామర్ గారి కొన్ని అభిప్రాయములు

మనదేశములో నిపుడు ప్రభుత్వములును, కొందరు గొప్పగొప్ప ధనికులును రేడియో, బ్రాడుకాస్టింగులవల్ల మన భారతదేశమునకు చాల ప్రయోజనమని ప్రబోధించుచున్నారు. చిన్నపిల్లలకు ఈబ్రాడుకాస్టింగుచే చదువు బాగుగా చెప్పవచ్చుననియు, రైతులకు శీతోష్ణస్థితులలో మార్పులను పరిశోధన స్థానములనుండి తెలియపరచవచ్చుననియు, రైతులకు విజ్ఞానాభివృద్ధి కలిగించవచ్చుననియు, రైతులకువిజ్ఞానాభివృద్ధి కలిగించవచ్చుననియు ప్రొద్దుగూకులు కష్టపడి వచ్చిన రైతు జనులకు ఇది శ్రమాపనోదకమై యుండుననియు వారలుచెప్పుచు ప్రజల పన్నులనుండి వసూలైన ధనమునుండి కొంతభాగమును బ్రాడ్కాస్టుపై ఖర్చు పెట్టించుటను సమర్థించుచున్నారు. ఈ వాదమునకు భిన్నపక్షము మనము అనుమగా వినుచుందుము. అట్టిసందర్భములో ఇటీవల మదరాసులో ప్రెసిడెన్సీ కాలేజిలో ఫిజిక్సు అసోసియేషను (భౌతికశాస్త్ర విద్యార్థిసంఘము)యొక్క ప్రారంభోత్సవ సందర్భమున అధ్యక్షత వహించిన డాక్టర్ వార్నర్ గారు చెప్పిన రెండవపక్ష వాదములు గమనించుటకు తమాషాగా నుండును.

వి. యస్. సుబ్రహ్మణ్యయ్యర్ గారు మొదట "బ్రాడ్కాస్టింగు"ను గురించి ఉపన్యసించిరి. వారు బ్రాడ్కాస్టింగు ప్రారంభమునుండి ఇంతవరకు అభివృద్ధియైన విధమును వర్ణించి, "బ్రాడ్కాస్టింగు" సామానులు ప్రకృతితత్వములను, యంత్రనిర్మాణాదులను వర్ణించినపిమ్మట దానిఉపయోగములను వర్ణించుచు, ఈ బ్రాడుకాస్టింగు సహాయముతో శీతోష్ణ పరిస్థితులలోని మార్పులను రైతులకు తెలియపరచవచ్చుననిరి.

వెంటనే డాక్టర్ వారన్ గారు హేళనగా నిట్లడిగిరి, "వర్షము కురిసిన నాలుగు రోజులకు తర్వాత వర్షముకురిసినదని చెప్పుట రైతులకు ఒక తెలిసికొనదగిన విషయము చెప్పుటయేనా?", కాలసూచనల విషయములోకూడ ఈ యాక్షేపణ చెల్లును. ఎంతమందికి అట్టివిషయములు కావలసియున్నవి? ఒక రెండు గంటలు ముందైనను, నేను కనీసము ముందుముగా పనులు చేయు రైతును ఒకలెక్కలోనిదికాదు. భూకంపమునుగురించి హెచ్చరికలు వినబడుటలేదు విశేషముగా ఇప్పుడువినుచున్నది భూకంపము వచ్చినతర్వాత ఏమేమి నష్టముచేసినదను సంగతియే. (ఈ పత్రము పత్రికలతో తెలియదా!) చిన్నపిల్లలకు విద్య నేర్పుటకు బ్రాడ్కాస్టింగు పనిముట్లకై చేయుచుండుఖర్చులో కొద్దిపాటితో నిరుద్యోగులలో నొక ఉపాధ్యాయుని నియోగించవచ్చును. ఒకడు ఆపని రేడియోకంటె ఎక్కువరెట్లు చక్కగ నిర్వహించగలడు

ఇంతకును, తన అభిప్రాయములో బ్రాడుకాస్టింగువలన కనబడు నిజమైన ఉపయోగము ఒకటియే, అదియేమన: విద్యరాని జనసమూహమునకు వ్రాతకన్న చెప్పినది త్వరగా తెలియును. ఉదాహరణార్థము ప్రభుత్వములు ప్రజలను బెదరించివేయవచ్చును.

చాలా కొద్ది ఉపయోగములు

కావలసినన్ని వైర్లెస్ పనిముట్లను కలిగియుండుటలో భారతదేశమిపుడు, ఐరోపా మహాసంగ్రామానంతరము యూరపియ దేశములు అక్కడ బ్రాడ్కాస్టింగుపుట్టుక ప్రారంభములోనున్న స్థితిలోలేదు. ఐరోపా మహా సంగ్రామానంతరము ఇంగ్లాండులో రంపానులవిలువ గల వైర్లెస్ సామాను శిలింగులకు విక్రయించబడుచుండెను. కొట్టి సహజముగా వైర్లెస్ విషయములలో శిక్షణపొందినవారును, నిరుద్యోగులును అగు యువకులకు బ్రాడ్కాస్టింగును అభివృద్ధిచేయుటయందు అభిరుచి హెచ్చెను. తుదకు ప్రభుత్వములు వారలను ప్రోత్సహించుటకువచ్చి ఈపరిశ్రమపై అధికారముబూనిరి. ఇండియాలోపరిస్థితులు పాశ్చాత్యదేశములలోవంటి బ్రాడ్కాస్టింగు స్టేషనులను స్థాపన జయముపొందుటకు ఎంతమాత్రము అనుకూలమైనవి కావు. బహుశా రిసీవింగు సెట్టు ఒకఅణాకు అమ్మునో అది జయప్రదమగును [సభికులు నవ్విరి]

బ్రాడ్కాస్టింగువలన మనదేశమునకు కలుగు లాభములు చాలతక్కువ. జనులకు ఇది వినోదము నిచ్చునందురు. నిజముగాఎంతమంది ఈవినోదమునకై ఖర్చుపెట్టగలవారలున్నారు? దరిద్రుడగు రైతు పగలంతయు కష్టపడి పనిచేసినతర్వాత అతనికి కావలసినది ఆహారము కాని వినోదము కాదు. "భారతీయులు ఇట్టి వినోదములకును భోగములకును ఎంతో ఖర్చుపెట్టుచు, ఇప్పటికే నష్టపడుచున్నారు. ఇకమీదను బ్రాడుకాస్టింగుమును కూడ పట్టితిమా, మన మితిమీరిన వ్యర్థవ్యయములకు ఇంకొకదానిని చేర్చినవారమగుదుము, దానికి మనకిపుడు శక్తిలేదు"

ఇపుడు ఇండియాకు బ్రాడుకాస్టింగు లేనిచో కొంపమునిగినదేమియులేదు. దీనివల్ల కొందరు యింజనీరింగు పట్టభద్రులకును, ఫిజిక్సుపట్టభద్రులకును ఉద్యోగములు లభించుటద్వారా దేశమునకుకలుగులాభము బహుస్వల్పము. ఈ బ్రాడుకాస్టింగుకై విశేషముగా విదేశములనుండి యంత్రోపకరణ సామానును తెప్పించవలసియుండును. ఆ నష్టము అపారము. బ్రాడుకాస్టింగు వలన యంత్రోపకరణ సామాను పరిశ్రమలు ఎంతమాత్రము వృద్ధిచెందియుండలేదు. ఇతర దేశములు బ్రాడుకాస్టింగు వృద్ధిచేసి తమయంత్రోపకరణ పరిశ్రమను నాశము కానీయకుండ కాపాడుచున్నారు. యూరపియను నాగరికత వంటువంటి యొంపుగు అధిక వ్యయములతో కూడిన భోగములు, వినోదములు ఇండియాదేశమునకు గొప్పనష్టము కలిగించుటయెప్ప మరేమియు చేయలేవు.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.